# ఇది కథ కాదు




**తిప్పావఝుల సుబ్రహ్మణ్యం**

నెల్లూరులో బాలాజీనగర్ ప్రాంతం. అద్దె యింట్లో కాపురముంటున్న లెక్చరర్ కోటీశ్వరరావు భార్య విమల ముగ్గురు పిల్లలతో ఎంతో అన్యోన్యంగా కాపురముంటున్న ఆ కుటుంబంపై విధి కాటు వేసింది.

లెక్చరర్ కోటీశ్వరరావుకు జాండీస్ ముదిరి సరైన వైద్యం లేకహాస్పిటల్‌లో మరణించడం జరిగింది. ఈ సంఘటన ఆ కుటుంబాన్ని దారుణంగా దెబ్బ తీసింది. కోటేశ్వరరావు కోసం తరచుగా వచ్చే వినోద్ సహాయంతో కర్మక్రతువులు జరిపించారు. స్వంత చెల్లిలాగా ఆదరించే వినోద్ కోటీశ్వరరావు మరణించిన పిమ్మట రావాల్సిన బకాయిలు వగైరాలు ఇప్పించి ఆ యింటికి రావడం మానుకున్నాడు.

తర్వాత రెండు రోజులకు భర్త డైరీ చదివిన విమలకు తల తిరిగిపోయింది. రెండు తరాల నుండి వారి కుటుంబానికి ఎవరో చేతబడి చేయిస్తున్నారని, ఆ ఫలితమే తనకు జాండీస్ రావడమని. తను చనిపోతే పిల్లలతో గడప దాటవద్దని విమలను కోరుతూ మీరు కూడా క్షుద్రశక్తులపాలు కావద్దని దానిలో రాశాడు. అసలే భర్త మరణంతో క్రుంగిపోయిన విమల డైరీలోని విషయాలతో పూర్తిగా డీలా పడిపోయింది. పైగా యింటి యజమాని బెంగుళూరులో ఉన్నందున ఇల్లు వదలి బయటకు రావద్దని కొన్నాళ్ళయినా బ్రతకమని, తర్వాత పరిస్థితి సర్దుకోవచ్చని డైరీలో రాసి ఉంది.

ఆనాటి నుండి కోటేశ్వరరావు కుటుంబం గురించి ఇరుగు పొరుగు వారెవరూ పట్టించుకోలేదు. కోటీశ్వరరావు యింటికి చుట్టాలెప్పుడైనా వచ్చినట్లు దాఖలాలు లేవు. కులాంతర వివాహం అయినందున బంధుత్వం తెగిపోయిందని అందరూ అనుకున్నారు.

విమల పదో తరగతి వరకు చదువుకున్నదే. కానీ భయంతో తాను కాని పిల్లలు కాని ఇంట్లోనే తలుపు గడియ వేసుకొని కాలం గడుపుతున్నారు. ఇంట్లో ఉన్న సరుకంతా అయిపోయింది. తినుటకు కూడా ఏమీ లేదు.

విచిత్రం, ఆ కుటుంబాన్ని గూర్చి ఎవ్వరూ పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. పిల్లల స్నేహితులు కూడా రాకపోవడం విచిత్రం. ఒక రోజు మాత్రం వినోద్ వచ్చి, చెక్కుపై విమల సంతకం చేయించుకొని బ్యాంకు నుండి లక్ష రూపాయలు డ్రా చేసి వారికి అందచేశాడు. ఆ తరువాత వాళ్ళ ఊరెళ్ళి తిరిగి రాలేదు.

కాలం ఎంత మారినా మానవులలోని మూఢ నమ్మకాలు, భక్తి విశ్వాసాలు ఏమాత్రం మారలేదు. ఆహారం లేకపోయినా ఆ యింట్లో పస్తులతో వారు జీవనం గడపడం దీనికి ఉదాహరణ. కోటేశ్వర రావు చనిపోయిన రెండు రోజులకు ఒక కోయ చెప్పిన మాటలు వారి మదిలో పూర్తిగా నాటుకు పోయాయి. చేతబడి పుణ్యమా అని కుటుంబమంతా సర్వ నాశనం కావడం ఖాయమని భయ కంపితులయ్యారు. ధైర్యం చెప్పేదానికి ఎవ్వరైనా వారిని పట్టించుకుంటేగా?

కోటీశ్వరరావు మూడవ సంతానం చిక్కి శల్యమై మరణించాడు. కాని ఆ వార్త బయటకు పొక్కలేదు. కొన్నాళ్ళకే విమల ప్రాణాలు పోయాయి. విచిత్రం ఇన్ని రోజులు రెండు శవాలు యింట్లో ఉన్నా ఇరుగుపొరుగు వారికి వాసన రాకపోవడమే.

పేపర్ బోయ్ ఒక రోజు పాత బాకీ తాలుకావారి ఇంటికి రావడం గోడపైన గల సన్ షేడ్ నుంచి ఈ దృశ్యం చూడటం తటస్థించింది. ఇరుగు పొరుగు వారికి ఈ సంగతి తెలియగానే తలుపులు పగులగొట్టి లోపలకు పోవడం జరిగింది.

లోపలి దృశ్యం బీభత్సంగా ఉంది. చనిపోయిన కొడుకు అస్థిపంజరంలా నేల మీద పడిపోయి ఉన్నాడు. విమల చనిపోయి పదిరోజుల పైన అయినా శవం వాసన కొట్టడం లేదు. మామూలుగా ఉంది. పిల్లలిద్దరూ స్పృహలేని స్థితిలో ఒకరిపై ఒకరు పడి వున్నారు.

పోలీసులు రంగప్రవేశం చేశారు. పిల్లలను బెంగుళూరు మానసిక రోగుల చికిత్సా కేంద్రంలో చేర్చారు. ఈ విషయంపై పోలీసుశాఖ తీవ్ర పరిశోధనలు చేసినా చనిపోయినా శవాల దుర్వాసన ఎందుకు వ్యాపించలేదు. చనిపోయిన విమల శవం అలాగ ఎందుకుంది? దీనికి జవాబులు లేవు. ఎవరో బ్రతికున్న మగపిల్లాడి ద్వారా విమలకు,




## రామేశ్వరంలో తుఫానులో చిక్కిన నటి సావిత్రి



1964 సంవత్సరంలో రామేశ్వరం-ధనుష్‌కోటి ప్రాంతంలో సంభవించిన భయంకరమైన తుఫానులో నటి సావిత్రి, జెమినీగణేశన్ చిక్కుకొని ప్రాణాలతో బయటపడ్డారు.

1964 డిసెంబర్ 23వ తేదీ తమిళనాడులో భయంకరమైన తుఫాను వచ్చింది. ధనుష్‌కోటిలో సముద్రం పొంగి తుఫానులో నటి సావిత్రి, జెమినీ గణేశన్ రామేశ్వరంలో చిక్కుకున్నారు. టెలిఫోన్, తంతి సౌకర్యాలు పూర్తిగా తెగిపోయాయి.

తుఫాన్‌వల్ల దెబ్బతిన్న ప్రాంతాలు చూడటానికి అప్పటి కేంద్రమంత్రి కక్కన్ రామేశ్వరం వచ్చారు. వారిని జెమినీగణేశన్ కలుసుకొని "తుఫానులో నేను, సావిత్రి ఇరుక్కుపోయాము. పెద్ద గండం నుండి తప్పించుకున్నాము. మద్రాసు వెళ్ళటానికి మీరే మాకు సహాయం చేయాలి" అని ప్రాధేయపడ్డారు. మంత్రి కక్కన్, సావిత్రి, జెమినీగణేశన్ పాంబన్ వెళ్ళారు. అక్కడ నుండి మధురై వెళ్ళి, అక్కడ నుండి మద్రాసుకు చేరారు.

తుఫానులో చిక్కిన అనుభవాలను పత్రికా విలేఖరులతో జెమినీ చెప్పిన వివరాలు :

మేము మద్రాసు నుండి బయలుదేరే ముందు రామేశ్వరం వెళ్ళాలని అనుకోలేదు. కొడైకెనాల్‌లో బస చేసినప్పుడు రామేశ్వరం వెళ్దాం అని సావిత్రి నాతో అంది. ఒకే రోజున వెళ్ళి తిరిగి రావచ్చునని తలచి రామేశ్వరం బయలుదేరాము. నేను, సావిత్రి, కుమార్తె విజయ, కుటుంబ డాక్టర్ రామకృష్ణ, లీలావతి, జయమ్మతోపాటు ఆరుగురం 22వ తేదీన ఉదయం రామేశ్వరం వెళ్ళి చేరాము. రామేశ్వరంలో దేవుని దర్శనం చేసుకొని, ధనుష్‌కోటికి వెళ్ళాము. అక్కడ సముద్రంలో స్నానం చేసిన తర్వాత రామేశ్వరం వెళ్ళాలని, బయలుదేరటానికి సిద్ధంగా వుండమని తొందర పెట్టాను. కానీ సావిత్రి ఒక రోజు ఇక్కడే వుండి, తర్వాత రామేశ్వరం వెళ్ళవచ్చని చెప్పింది. వద్దు ఈ రోజే అందరూ తిరిగి వెళ్ళాలని నేను మొండి పట్టుదలతో అందరినీ ప్రయాణానికి సిద్ధం చేశాను. బయలుదేరటానికి సిద్ధంగా వున్న రైలు బండిలో హడావిడిగా అందరం ఎక్కాము. మధ్యాహ్నం 4.30 గం॥లకు రామేశ్వరం వెళ్ళి చేరాము. పై విధంగా జెమినీగణేశన్ చెప్పగా నటి సావిత్రి మిగిలిన సంగతులు చెప్పడం ప్రారంభించింది.

"రాత్రి 8.,30 గం॥లకు తుఫాను ప్రారంభమైంది. 'ఓ' అని శబ్దంతో గాలి జోరుగా వీచడం మొదలుపెట్టింది. గాలి ఇంత వేగంగా బలంగా వస్తోందే! ఏం జరుగుతుందోనని నేను, డాక్టరు భయపడ్డాం. రాత్రంతా పూర్తిగా నేను నిద్రపోలేదు. రాను రాను తుఫాన్ ఎక్కువైంది. అర్ధరాత్రి 3 గం॥ల సమయంలో నక్కలు గుంపులుగా చేరిన ఊళ శబ్దం మమ్మలను గడగడలాడించింది. సినిమాలో వస్తున్న భయంకరమైన సంఘటన మా నిజ జీవితంలో జరుగుతోందని ఆందోళన పడ్డాం.

రాత్రి 3.30 గం॥లకు తుఫాను తీవ్రరూపం దాల్చింది. 4.30 గం॥ వరకు మాటలతో చెప్పలేనంత భయంకరమైన తుఫాను వీచింది. రామేశ్వరం రైలు నిలయం దగ్గర వున్న ప్రయాణీకుల బంగళాలో మేము బసచేసి వున్నాము. తుఫాను వల్ల బంగళా పై కప్పు ఎగిరిపోయింది.

అ విధంగా తెల్లవారింది. మేమందరం బంగళా బయటకు వచ్చాము. ఎక్కడ చూసినా జల ప్రళయంగా వుంది. మేము రూ.1000/- మాత్రమే తీసుకెళ్ళాము. అది అక్కడ ఇల్లు, వాకిలీ పోగొట్టుకొని అనాథలుగా వున్న బాధితులకు పంచి పెట్టాము.

25వ తారీఖు ఉదయం ఎలా మనం వూరికి వెళ్ళగలమని దిగులు పట్టుకుంది. రామేశ్వరంలో ఒక రైలు ఇంజన్ మాత్రం నిలబడి వుంది. దానితోపాటు ఒకే ఒక బోగీని మాత్రం చేర్చి మమ్ములను పాంబన్‌కు తీసుకెళ్ళి చేర్చమని డ్రైవర్‌ను ప్రాధేయపడ్డాము. ఆ డ్రైవర్ మాతో - రైలు నడవడానికి సరిపడ బొగ్గులు లేవు. నేను పాంబన్‌కి వెళ్ళి తీసుకొని వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. అలా వెళ్ళిన డ్రైవర్ ఎంత సేపటికీ తిరుగుజాడ కనబడలేదు. ఇంతలో తీవ్రమైన తుఫాన్ వచ్చింది.

సాయంకాలం 4 గం॥లకు పాంబన్ నుండి ఓ రైలు వచ్చింది. అందులో కేంద్రమంత్రి కక్కన్ దిగారు. తుఫానువల్ల ఇల్లూ వాకిలీ పోగొట్టుకున్న బాధితులకు అన్నం ప్యాకెట్లు ఇచ్చారు.

26వ తేదీ ఉదయం 8.30 గం॥కు మంత్రి కక్కన్ వచ్చిన రైలుబండిలోనే మేము ఎక్కి పాంబన్ చేరాము. మండపంలో మా కోసం కారు సిద్ధంగా వున్నది. ఆ కారులో ఎక్కి మదురై చేరాము. సాయంకాలం విమానం ద్వారా మద్రాసు వచ్చి క్షేమంగా చేరాము. పై విధంగా సావిత్రి అన్ని వివరాలు పూసగుచ్చినట్లు చెప్పింది.

తుఫానువల్ల దెబ్బతిన్న ధనుష్‌కోటికి వరద బాధితుల నిధి సేకరించారు. ఎంతోమంది విరాళం అందజేశారు. తుఫానుబారి నుండి మరల ప్రాణాలతో తిరిగి వచ్చిన సావిత్రి, జెమినీగణేశన్ రూ. 10 వేలు విరాళం అందజేశారు. అంతేకాక మరల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కామరాజ్ నాడారును కలుసుకొని రూ. 5 వేలు విరాళంగా వారి అమ్మాయి విజయచాముండేశ్వరి ద్వారా అందజేశారు. **- పిళ్ళారిసెట్టి ఆదికేశవరావు**

అన్నకు చేతబడి చేయించి ఉంటారని కొందరు, ఎవరో కావాలని ఆ కుటుంబాన్ని సర్వనాశనం చేయాలని పన్నిన కుట్ర అని కొందరు నానారకాలుగా చెప్పుకుంటున్నారు. ఏదిఏమైనా ఈ దారుణకృత్యాన్ని ఎవరు ఎలా చేసి ఉంటారు? మతిస్థిమితం కోల్పోయి ప్రాణాలతో ఉన్న ఆ కుటుంబంలోని పిల్లలు యథాస్థితికి వస్తే తప్ప విషయాలు తెలీవు. ఈ జన్మలో వారు మామూలు స్థితికి వస్తారా? అన్నది సందేహమే.

చనిపోయి చాలా రోజులైనా శవాలు దుర్వాసన కొట్టకుండా ఎలా ఉంటాయి? చేతబడి జరుపుతున్నారనే అకారణ భయంతో అన్యాయంగా ఆ కుటుంబం మృత్యువాత పడిందా?

నాగరికత అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నా కేవలం చేతబడి లాంటి మూఢ నమ్మకంతో బలైపోతున్న ఇలాంటి కుటుంబాలలో మార్పు ఎప్పుడు వస్తుంది? విద్యావంతులైన కుటుంబాలలో పరిస్థితి ఇలా ఉంటే తతిమ్మా కుటుంబాల పరిస్థితి ఏమిటి? మరో రాజారామ మోహన్‌రాయ్, వీరేశలింగం మరలా ఉద్భవించాలా?

ప్రతిరోజూ పేపర్లలో టివిలలో వార్తను ప్రముఖంగా ప్రసారం చేస్తున్నారు. కానీ విషయం బయటపడడం లేదు. ఈ దారుణ కృత్యానికి పరిష్కారమేమిటి?

నిద్ర లేచిన నాకు శ్రీమతి అందించిన కాఫీ కప్పు వేడిగా తగిలి ఈ లోకంలోకి వచ్చాను.

(నెల్లూరు పట్టణంలో జరిగిన ఒక యథార్థ సంఘటన ఆధారంగా)

❋